## క్లుప్తంగా

### భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి


శని దేవుడికి తైలాభిషేకం చేస్తున్న మహిళలు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో శనివారం శనిత్రయోదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని బజార్‌వాడీ, జన్కాపూర్, కేస్లాపూర్‌తో పాటు శివకేశవ మందిర్‌లోని నవగ్రహ దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు, తైలాభిషేకం చేశారు. శనిత్రయోదశి, శివరాత్రి పర్వదినం ఒకేరోజు రావడంతో ఆలయాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో కిటకిటలాడాయి.

### 21 నుంచి క్రికెట్ పోటీలు

కౌటాల: మండలంలోని ముత్తంపేట గ్రామంలో ఈనెల 21 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రాహుల్, లోహిత్, రాజు శనివారం తెలిపారు. స్థానిక క్రీడా మైదానంలో ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. మొదటి బహుమతిగా రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9110380667, 7893883348లలో సంప్రదించాలని కోరారు.

### నేటి నుంచి కబడ్డీ పోటీలు

వాంకిడి: మండలంలోని నవేగాం(గడెమార్గ్) గ్రామ పంచాయతీ పరిధిలో గల కమలాపూర్ గ్రామంలో నేటి నుంచి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీశివశంకర్ భవ్య జాతర ఉత్సవాల్లో భాగంగా 19వ తేదీ నుంచి 21 వరకు మూడు రోజుల పాటు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.7001, ద్వితీయ బహుమతి రూ.3501 ఉంటుందన్నారు.

### నేడు శివాజీ జయంతి

కెరమెరి: మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఛత్రపతి శివాజీ జయంతి నిర్వహించనున్నారు. శివాజీ ప్రతిమకు పూజలు చేశాక పూలమాలలు సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నెహ్రూనగర్ నుంచి కెరమెరి వరకు సుమారు 200 మంది యువకులతో శోభాయాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు యువకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పెద్దఎత్తున శివాజీ జయంతి కెరమెరిలో నిర్వహించడం ఇదే ప్రథమం కావడంతో అత్యంగ ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

### ముగిసిన వాలీబాల్ పోటీలు


బహుమతి అందజేస్తున్న జెడ్పీటీసీ అజయ్‌కుమార్

వాంకిడి: మండల కేంద్రంలోని పాత జీఎంఆర్ మిల్లు మైదానంలో సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని లక్ష్మణ్ సేవా సదన్ సంఘం సహకారంతో వాలీబాల్ యూత్ క్లబ్, వాంకిడి వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. పోటీల్లో ఏకలవ్య వాంకిడి జట్టు మొదటి బహుమతి రూ.25000, వాసు డీజే ఖిర్డి జట్టు ద్వితీయ బహుమతి రూ.12500 గెలుచుకున్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ తుకారాం, లక్ష్మణ్ సేవా సదన్ చైర్మన్ గాదె అవినాష్, వైస్ చైర్మన్ అశోక్ మహోల్కర్, నాయకులు దౌలత్‌రావు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

### శనగపంట కోతలు షురూ

తాంసి: జిల్లా వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో రైతులు సాగుచేసిన శనగపంట కోతకు వచ్చింది. రైతులు పంటను కోసేందుకు సన్నద్ధమవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కూలీల కొరత అధికంగా ఉండడంతో హార్వేస్టర్ సాయంతో పంటను నూర్పిడి చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మల్, నిజామాబాద్ జిల్లాల నుంచి గ్రామాలకు హార్వేస్టర్లు చేరుకున్నాయి. ఒక ఎకరం నూర్పిడి చేయడానికి రూ.1800 నుంచి 2000 వరకు రైతులు చెల్లిస్తున్నారు.

### ఇచ్చోడ ఎంపీపీని అరెస్టు చేయాలి

బోథ్: ఇచ్చోడ మండలంలో జర్నలిస్టుతో పాటు ఆదివాసీ, లంబాడా కులాలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన ఇచ్చోడ ఎంపీపీ ప్రీతం రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జైఆదివాసీ యువసేన నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్, కుమురంభీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌లో అట్రాసిటీ కేసు చేయాలని ఫిర్యాదు చేసినా.. కేసు నమోదు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో స్టేట్ కో కన్వీనర్ మెస్రం ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షుడు బిపిన్ కుమార్, ప్రకాష్, గణేష్, శంకర్, జగపతి, సునీల్ కుమార్, మోహన్ పాల్గొన్నారు.


తిర్యాణి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సక్కు


కాగజ్‌నగర్‌రూరల్: కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


కెరమెరి: పల్లకి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

# హర హర మహాదేవ

మహాశివరాత్రి పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెబ్బెన మండలం నంబాల శివాలయంలో కలెక్టర్ హేమంత్ బొర్కడే సహదేవ్‌రావు దంపతులు కుటుంబంతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్ శివాలయం, వాంకిడి శివాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, సోనేరావు దంపతులు, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు పాల్గొని పూజలు నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం శివమల్లన్న ఆలయంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సతీమణి రమాదేవిలు పట్టువస్త్రాలు తీసుకురాగా, వేదపండితుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా శివపార్వతుల కల్యాణం జరిపించారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, నాయకుడు పాల్వాయి హరీశ్‌బాబులు వేర్వేరుగా ఆలయాన్ని దర్శించుకున్నారు. తిర్యాణి మండలం మోహిందా గ్రామంలోని రామశంకర ఆలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి దంపతులు, ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


రెబ్బెన: కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు


కెరమెరి: రావిచెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు


ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు


దహెగాం: కళశాల పూజ నిర్వహిస్తున్న వేదపండితులు


కాగజ్‌నగర్‌రూరల్: పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే దంపతులు


పెంచికల్‌పేట్: పూజలు చేస్తున్న జెడ్పీటీసీ సరిత


ఆసిఫాబాద్‌రూరల్: కల్యాణంలో పాల్గొన్న ఎంపీపీ


ఆసిఫాబాద్‌రూరల్: బూర్గుడలో ఘనంగా కల్యాణం


ఈజ్‌గాంలో పూజలు చేస్తున్న పాల్వాయి హరీశ్‌బాబు


వాంకిడి: గర్భగుడిలో పూజలు చేస్తున్న కోవ లక్ష్మి


ఆసిఫాబాద్: బూర్గుడ శివాలయంలో నిర్వహిస్తున్న శివకల్యాణం


కాగజ్‌నగర్‌రూరల్: అభిషేకం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్


ఆసిఫాబాద్: బూర్గుడ శివాలయంలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ నాగేశ్వర్ రావు


రెబ్బెన: కనుల పండువగా స్వామి వారి రథోత్సవం


కౌటాల: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కాగజ్‌నగర్‌రూరల్: అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప


వాంకిడి: జాతరకు తరలివస్తున్న భక్త జనం


రెబ్బెన: నంబాల ఆలయంలో పూజలు చేస్తున్న కోవ లక్ష్మి


రెబ్బెన: భక్తులకు అన్నం వడ్డిస్తున్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు

## మాలీ సంఘం అధ్యక్షుడికి పరామర్శ

వాంకిడి: మండలంలోని చిన్న బెండార గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగోషే శంకర్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్‌ను కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రాథోడ్ గణేష్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబసభ్యులకు రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, నాయకులు కోలె తులసీదాస్, గుర్నులె మెంగాజీ, సెండె నారాయణ ఉన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగోసె శంకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచిర్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యాంరావు శనివారం పరామర్శించారు. లెండుగురె శ్యాంరావు రూ. 8వేలు, కొట్రంగి నాందేవ్‌లు రూ.2వేలు ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు నాందేవ్, నాయకులు కిషన్, మారుతి పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## బసవేశ్వరుడి బాటలో పయనించాలి

ఆదిలాబాద్‌రూరల్: మహాత్మా బసవేశ్వరుడు చూపిన బాటలో పయణించాలని తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమన్వయ సమితి అధ్యక్షుడు ముస్తాపురే అశోక్ పిలుపునిచ్చారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని బసవేశ్వర చౌక్‌లో ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కులరహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహానీయుడని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా, పవన్‌రావ్, దత్తు, కలాల శ్రీనివాస్, జగదీశ్వర్, వెండి బద్రీశ్వర్ పాల్గొన్నారు.

### పాటల సీడీ ఆవిష్కరణ

నార్నూర్: బంజారా గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ పాటల సీడీని శనివారం మండలంలోని కొత్తపల్లి(హెచ్) బంజారా జాతీయ దీక్షభూమి వద్ద దీక్ష గురువు శ్రీసంత్ సద్గురు ప్రేంసింగ్ మహరాజ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ బిడ్డ మెస్రం పురుషోత్తం సేవాలాల్ మహరాజ్ చరిత్ర తెలుసుకొని పాటలు రచించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జాదవ్ వసంత్‌రావు, రాష్ట్ర సాంస్కృతి అధ్యక్షుడు నరహరిదాస్, తదితరులు పాల్గొన్నారు.

### భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద స్వేచ్ఛ జేఏసీ నాయకులు నివాళులర్పించారు. ఆయన జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ అందె మంగ, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బహుజన ఐక్యవేదిక కన్వీనర్ పలిగిరి కనకరాజు, పాయకులు దేవి పోచన్న, కనుకుట్ల మల్లయ్య, పత్తి సత్తయ్య, నరేష్, రవి పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం

కెరమెరి: మండలంలోని పరంధోలి గ్రామానికి వెళ్లే దారిలోని ఉమ్రి వాగుపై నిర్మించిన వంతెనకు ఒక పక్క పిట్ట గోడ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. ఒక వైపు సగం వరకు నిర్మించగా, మరో వైపు పూర్తిగానే పిట్ట గోడ నిర్మించకపోవడంతో వాహనాలు అదుపుతప్పితే వాగులో పడి ప్రయాణికులు మృత్యువాత పడే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే స్పందించి పిట్టగోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.


ఉమ్రి వాగుపై నిర్మించిన వంతెన

### మంచిర్యాల సీఐగా రాజు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణ సీఐగా ముస్కె రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి టౌన్ సీఐగా పనిచేసిన ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో మంచిర్యాల పట్టణ సీఐగా వచ్చారు.